కూర్చొన్నా! మా కమలం—"ఏమండీ! జడుసుకున్నారా! యేమిటి! నాకు చాలా భయంగా ఉంది!" నేను నాకథంతా కంగాతలది సంగతి సందర్భం అంతా చెప్పేసరికి, మా కమలం విరగబడినవ్వి "మీ ఆక్టింగులు కాదు గాని, నాకు చెంపకాయలు బాగాతగుల్తాయి ప్రతీ సారీ" అని హేళనచేసింది—

సర్వం కల్పితం.

---

# పిచ్చివాని పురాణం.

కాకరపర్తి విశ్వనాధరావు.

మా పరీక్షల రిజల్టు సంగతి తెలుసుకొని నేనూ మారంగడు బజారువైపు షికారు బయలుదేరేము వెళ్లుతూవుండగా పెద్దగోల బయలుదేరింది అదేమిటాగోల అంటూ మేముకూడా వెళ్ళి చూసిమి ఎదురుగుండావున్న శాస్త్రుల్లుగారి యింటిముందు కటకటాలలో గొలుసులచేత బంధింపబడి తనవైపే చూస్తూవున్న జనసమూహము వైపు తుపాకుతుంపరలాగ వుమ్ము కటాక్షించుచు కేకలు వేస్తు గంతులు వేస్తూ గడబిడ చేస్తూ కనబడ్డాడు ఒకపోత విగ్రహంలాగ పిచ్చివాడు.

నేను:-ఒరేయిరంగా పిచ్చివాడిని చూడరా అన్నాను. నవ్వుతూ మేమూదగ్గరికి వెళ్ళగానే మారంగడికేసి చూస్తూ మొదలుపెట్టాడు వుపన్యాసం నేను పురాణంచెబుతాను వినండి వెధవల్లారా మాట్లాడేరంటే చంపేస్తాను సైలెన్సుగావినండి అంటూ మొదలుపెట్టాడు పురాణాలెగలెయ్యా వినండి సుందరకాండలో భీష్మద్రోణమయూరధ్వజ లక్ష్మణసుగ్రీవుల దెబ్బలాట అన్నాడు పిచ్చివాడు నేను:- ఒరేయిరంగా చిత్రంగావుందిరా పీడిగ్గోంణి కాస్సేపు ఆతూముమీద కూర్చోరా విందాం అన్నాడు, సరే అన్నాడురంగడు సరే మొదలుపెట్టాడు పురాణం వినండి శ్రద్ధగా కూర్చొండి చక్కగా పద్యములతో అర్థములతో శ్లోకములతో పదచ్ఛేదములతో భావకవిత్వములతో చెప్పుతానన్నాడు సరే అన్నాను నేను. వాడు పద్యం మొదలుపెట్టినాడు

చ॥ వానరవీరు డొక్కడు సువీరపదాంబుజ శ్రేణి హేమ నిరాంబుజ భీష్మద్రోణ కురుపాండవ క్లేశములెల్ల మిద్దగా వాసవిరొచ్చి అప్డ కడుపుబ్బరతో నఖలాంటకోటి సంక్షోభము చెందగా విసరెనాలితనంబున నొక్క శూలమున్॥

ఒరేయి అబ్బాయి ఎలాగుందిరా నాఆశుకవిత్వం అన్నాడు పిచ్చివాడు. మారంగడు మామూలుగా వుంగి అంది. అయ్యా కానీయండి అన్నాడు నవ్వుతూ. పిచ్చి: ఏక్నినట్టెవుంది దీని అర్థం చెబుతాను వినండి మీ కేమి తెలుసును కుట్టుకుంకలు వినండరా౹ అప్పుడేమయిందంటే దమయంతిని బలాత్కారం చేయబోతూవున్న అకూరుడికి అడ్డువచ్చి వాసవి అనగా శూలపాణి ఒక్కగుద్దు గుద్దిన వాడాయెను వినండిరా తదనంతరంబు

చ॥ హేమన్ నీరద భీషణానఖులు సంభావంద్య కేళీవినోదాఖేలందున్ జగరాయ భూమణుడు నాధా రేశ్వరీ కల్పనా వాసుందున్ గజదైత్యవిభ్ర మవిశారాధ్యుంపు నెనట్టి యారా[illegible]ప్పుడు

గుర్విద్వేషీశ్వరుని వక్షోభాగకీ మూంకురిన్॥ కనుక నో సోదరులారా తదనంతర కథావిధానం జెట్టిద నిన్న అప్పుడు కోపమువచ్చి గురుండు అనగా భీముడు నీలధ్వజునితో కలసి రావణునిమీదికి దుమికి కృష్ణమూర్తిని గుద్దినవాడాయెను. వినండిరా కట్టుకుంకలు మీకేమి తెలుసు నాసత్తా వెనక గాడపాదులవారేమన్నారో తెలుసునా మీకు వినండి శ్లో॥ నఖుంచవీరంచన ఛనియానాం కర్మాణితః ఖండితమేవరాజితం విజవ్యకానాం విదితం వితంతయుం కలుః వరేణా కలువం విరాయతః తస్య విరతస్యభేదయాం కురూపణాం కర్మణః తన్యరూపస్య మృగస్యనలః కోధింతదా మిచా అన్నాడు కల్పనాపాదుడు తెలుసునానా మజాయింకా వినండిరా మీకేమి తెలుసును వెధవయింగ్లీషు చదువులు చదివి మాతృభాషా శూన్యులై యౌవ్వనగర్వమదాంధులైనట్టి మీబోటి చచ్చుపీనుగులకు వేదాంతల కెక్కుతుందా వినండి. తస్యాకర్మేన ఫేలావుం గర్వితఫధితాయతం అన్నాడు. లింగభట్టీయములో కనుక వేదాతం ముఖ్య మీకు చెప్పండిరా మీకు వేదాంతం కావాలా అన్నాడు. మారంగడికేసి ముష్టిచూపిస్తూ. అప్పుడు రంగడు అయ్యా, చెప్పండి.వింటాము అన్నాడు. నవ్వుతూ పిచ్చి-ఆలలారండీ రంగములో కంటా మెదలు పెట్టాడు. వేదాంతం ఒరేయి సత్తులోనుంచి అసత్తుపుట్టిందా అసత్తులోనుంచి సత్తుపుట్టిందా చెప్పండిరా అన్నాడు. మారంగడు తెల్లమొఖం వేసి చూస్తూవున్నాడు. జవాబు చెప్పలేక అప్పుడు పిచ్చివాడు ఓరి వెధవల్లారా యింతడబ్బా తగవేసి బియ్యేప్యాసయి యీప్రశ్నకు సమాధానమే చెప్పలేరా వినండి. నేను చెప్పుతున్నాను, వాటి రెంటింట్లోనుంచి పుట్టింది తిప్ప సత్తు అదే పరబ్రహ్మ స్వరూపమని చెప్పినాడు క్రీస్తు మహాశయుడు మరియూ వినండిరా యిప్పుడు నేను ఒక భావకవిత్వం కీర్తన పాడుతాను దాని భావం మీరు చెప్పుకోండిరా అన్నాడు. అసలే భావకవిత్వం అంటే మారంగడు చెవికోసుకుంటాడు. ఆమాట వినగానే అయ్యా చెప్పుగుంటాను పాడండి అన్నాడు. పకాలున నవ్వుతూ సరే వినండి చుప్ రహో అని మొదలుపెట్టాడు. గార్ధభస్వరంతో (కన్నీటి కెరటాలవలె) కోతికి వెనకాలతో కేలా వంకాయమునికకీ ఇంకరేలా, దూలగుండాకుకీ దురదేలా బెండగాయి నిండ జిగురేలా, అఖిల భీకరజ్వాల రమ్యహర్మ్యములలో ఆమచ్చేలా, ఆబొచ్చేలా (కోతికి) చెప్పండిరా దీని కర్థం అంటూ అడిగాడు అయ్యా మాకు తెలవదండీ దీని భావం మీకే తెలియవలెను. చెప్పండి అంటూ కడుపుచేత పట్టుకొని నవ్వడం మొదలు పెట్టాడు రంగడు. పిచ్చి! ఓరి వెఱ్ఱికప్పా దీని అర్థం నాకే గాదు. నానాయనమ్మకూడా తెలవదు ఛీ వెధవల్లారా మీలాంటి చేతగాని వాళ్ళదగ్గర నావంటి పండితుడు పురాణం చెప్పడం చాలా పొరపాటు పోతారా అంటూ పరాముఖముమీద కొన్ని వుమ్ములు తుంపరలు కటతీంచి పంచమవేదం పారాయణం మొదలుపెట్టాడు. ఆ ఆశీర్వాదనములు నాలుగూ చల్లగా తిని నేను మారంగడు యింటివైపుకి తోవపట్టాము, అయ్యా క్షమించండి యీ వ్యాసం యింతటితో ముగిస్తూవున్నాను మరల ఎప్పుడైనా పిచ్చివాడు ఎదురుపడితే తరువాత గ్రంథం మనవిచేస్తా ఇ.క మరి శలవు